# MY TELUGU NRI

19-25 October, 2025 ● www.mytelugunri.com ● monthly epaper


## శ్రీవారి దర్శనం విషయంలో భక్తులు దళారులను నమ్మకండి టీటీడీ చైర్మన్ ..... బీ ఆర్ నాయుడు



శ్రీవారి దర్శనం విషయంలో భక్తులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, దళారుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఆర్జిత సేవలు వంటి అత్యంత డిమాండ్ ఉన్న టికెట్లు ఇప్పిస్తామంటూ కొందరు మోసగాళ్లు అమాయక భక్తులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మోసగాళ్లు తమను తాము టీటీడీ కార్యాలయాల్లో పనిచేసే అధికారులుగా, మంత్రులు లేదా ఇతర ప్రజాప్రతినిధుల పేషీ సిబ్బందిగా పరిచయం చేసుకుంటున్నారని చైర్మన్ వివరించారు. ఇలా భక్తులను నమ్మించి వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న ఘటనలు తమ దృష్టికి అనేకం వచ్చాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులు ఎవరూ మధ్యవర్తులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు.

## నా మాటలు అవాస్తవమైతే రాజకీయల నుంచి తప్పుకుంటా : ఈటల



బీసీ రిజర్వేషన్ల విషయంలో తాను చేసిన ఆరోపణలు అవాస్తవమని తేలితే, రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. బీసీ బంద్‌లో భాగంగా జూబ్లీ బస్టేషన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల విషయంలో అనుసరిస్తున్న వైఖరిపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయడం సాధ్యం కాదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారని ఈటల గుర్తు చేశారు. వాస్తవాలు తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్న బీసీ జనాభా లెక్కలు పూర్తిగా తప్పులతడక అని విమర్శించారు. 52 శాతం ఉన్న బీసీలను 42 శాతంగా చూపడం కేవలం కాకి లెక్కలు చెప్పడమేనని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం నామమాత్రంగా కమిషన్లు వేస్తోందే తప్ప, వాటిని అమలు చేయడంలో నిజాయతీ చూపడం లేదని అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కూడా బీసీల విషయంలో ఇలాగే వ్యవహరించిందని, కేసీఆర్ హయాంలో సర్వేలు చేసి, కమిషన్లు వేసినా చిత్తశుద్ధి లేకపోవడం వల్లే బీసీలకు న్యాయం జరగలేదని విమర్శించారు.

## ఇది ఆరంభమే.. పాక్ ను మరో సారి హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్



పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమే అని ఆయన అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి సందర్శించారు. బ్రహ్మోస్ క్షిపణులను ఆయన సైన్యానికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. తొలి విడత బ్రహ్మోస్ క్షిపణులను తయారు చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధునాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశ తప్పించుకోలేదని రాజ్‌నాథ్ వార్నింగ్ ఇచ్చారు.



## కామన్‌వెల్త్ క్రీడలకు భారత్ ఆతిథ్యం

గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా 2030 కామన్‌వెల్త్ క్రీడలు జరగనున్నాయి. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈ విషయాన్ని వెల్లడించారు. 2030లో జరిగే కామన్‌వెల్త్ క్రీడలకు భారత్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఇది భారత దేశానికి, గుజరాత్‌కు గర్వకారణమన్నారు. ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాల కల్పనకు, క్రీడా టాలెంట్‌ను వెలికి తీసేందుకు ప్రధాని మోదీ విజన్ నిదర్శనంగా పనిచేస్తుందన్నారు. అయితే 2036లో ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించాలనుకుంటున్న భారత్‌కు, కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణ ఓ ప్లాట్‌ఫామ్‌గా నిలిచే అవకాశం ఉన్నది. నవంబర్ 26వ తేదీన స్కాట్‌లాండ్‌లోని గ్లాస్‌గోవ్‌లో జరగనున్న జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో అహ్మదాబాద్ అంశాన్ని పరిశీలించనున్నారు.

## డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై.. స్పందించిన భారత్



రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లపైఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయదని, ఈ మేరకు ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ చెప్పారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తాజాగా స్పందించింది. దేశ భద్రత, ప్రయోజనాలే తమకు అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేసింది. ఇంధన దిగుమతుల విషయంలో తమ విధానాలు పూర్తిగా దేశీయ అవసరాల మేరకే ఉంటాయని పేర్కొంది. కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఓ ప్రకటన విడుదల చేశారు. భారత్ భారీ మొత్తంలో చమురు, గ్యాస్ దిగుమతి చేసుకుంటుంది. అంతర్జాతీయంగా ఇంధన ధరల్లో ఒడిదుడుకులు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో భారతీయ వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటమే మా ప్రథమ ప్రాధాన్యత. మా దిగుమతి విధానాలు పూర్తిగా ఈ లక్ష్యం ఆధారంగానే ఉంటాయి. స్థిరమైన ఇంధన ధరలు, సురక్షితమైన సరఫరా, ఈ రెండే మా ఇంధన విధానంలోని ప్రధాన లక్ష్యాలు. దీనికోసం మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఇంధన వనరులను విస్తృతం చేసుకుంటున్నాం అని తెలిపారు.

## సుధీర్ బాబు

## జటాధర

## ట్రైలర్ రిలీజ్




పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమే అని ఆయన అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి సందర్శించారు. బ్రహ్మోస్ క్షిపణులను ఆయన సైన్యానికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. తొలి విడత బ్రహ్మోస్ క్షిపణులను తయారు చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధునాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశ తప్పించుకోలేదని రాజ్‌నాథ్ వార్నింగ్ ఇచ్చారు.



## ఈ దీపావళికి

## ముందు మేమే వస్తున్నాం...

## తొలి సిక్సర్ మాదే

ప్రియదర్శి, నిహారిక ఎన్ఎం జంట చిత్రం మిత్రమండలి. విజయేందర్ దర్శకుడు. కల్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా.విజేందర్‌రెడ్డి తీగల నిర్మాతలు. సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో బన్నీవాస్ మాట్లాడారు. స్వచ్ఛమైన వినోదాత్మకచిత్రం మిత్రమండలి. పిల్లలతో కలిసి హాయిగా ఈ సినిమా చూడొచ్చు. ఈ దీపావళికి ముందు మేమే వస్తున్నాం. తొలి సిక్సర్ మాదే. మా తర్వాత వస్తున్న సినిమాలు కూడా సిక్సులు కొట్టాలి. బాగా ఆడాలి. పరిశ్రమలో అంతా బాగుండాలి. అంతేతప్ప పక్క సినిమాను తొక్కుతూ మనం మాత్రమే ఎదగాలి అనుకోవడం అవివేకం. జనం సినిమా బాగుంటే చూస్తారు. బాగుండకపోతే ఎంతటి పెద్ద సినిమానైనా పక్కనపెడతారు. కాబట్టి ఇక్కడ గౌరవించాల్సింది ప్రేక్షకుల్ని మాత్రమే.నా సినిమాను ఎవరు ట్రోల్ చేసినా సరే, నేను పరిగెడుతూనే ఉంటా. పరిగెత్తడంలోనే నా విజయం ఉంది. ఎవరైనా ఆరోగ్యకరంగా పోటీపడదాం. అని అన్నారు.

మిత్రమండలి నేను చూశాను. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ చిత్రం మీకు నచ్చకపోతే నెక్ట్స్ వచ్చే నా ఏ సినిమానీ మీరు చూడొద్దు అని ప్రియదర్శి నమ్మకంగా చెప్పారు. ఇంకా నిహారిక ఎన్ఎం, డైరెక్టర్ విజయేందర్, నిర్మాతలు భానుప్రతాప, డా.విజేందర్‌రెడ్డి తీగల, సంగీత దర్శకుడు ధృవన్ కూడా మాట్లాడారు.

# మేఘా చేతికి మరో అంతర్జాతీయ ప్రాజెక్టు

మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరో అంతర్జాతీయ ప్రాజెక్టును చేజిక్కించుకున్నది. కువైట్ ఆయిల్ కంపెనీ(కేవోసీ) నుంచి 225.5 మిలియన్ల డాలర్ల విలువైన ప్రాజెక్టును పొందింది. కేవోసీ బూస్టర్ స్టేషన్ బీఎస్ 171 సమీపంలో ఈ ప్లాంట్‌ను 790 రోజుల్లో నిర్మించాల్సివుంటుందని మేఘా డైరెక్టర్ పీ దొరయ్య చెప్పారు. పశ్చిమ కువైట్‌లోని ఈ వ్యూహాత్మక గ్యాస్ స్వీటెనింగ్ ఫెసిలిటీ నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వడం గర్వకారణంగా ఉన్నదన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా సల్ఫర్ రికవరీ యూనిట్‌ను రెండు ప్రాసెసింగ్ ట్రైన్లతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మేఘా నిర్మించనున్నది. ఈ ట్రైన్ ఒక్కోక్కటి రోజుకు 100 టన్నుల సామర్థ్యంతో పనిచేయనున్నది.






## హెల్త్ ఇన్సూరెన్స్ కంపల్సరీ! అసలు ఎప్పుడు తీసుకోవాలి.. కవరేజీ ఎంతుండాలి?

ఈ రోజుల్లో ఆరోగ్య బీమా ప్రతి ఒక్కరికీ అవసరమనే అవగాహన పెరుగుతోంది. ముఖ్యంగా కోవిడ్ తర్వాత హెల్త్ ఇన్సూరెన్స్ ప్రాధాన్యం మరింతగా పెరిగింది. వైద్య ఖర్చులను తగ్గించడమే కాకుండా అనేక ప్రయోజనాలు కూడా అందిస్తుంది. ఇటీవలి కాలంలో ఆరోగ్య బీమాపై జీఎస్టీ ఎత్తివేస్తారన్న చర్చలు జరుగుతున్నాయి. ఇక అసలు ఎంత మొత్తానికి బీమా తీసుకోవాలి, ఎప్పుడు తీసుకోవాలి అనే విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం

## ప్రకృతి ప్రేమికులకు గుడ్ న్యూస్.. నల్లమల టైగర్ సఫారీ షురూ



నల్లమల ఫారెస్ట్ అనంగనే ఇది రిజర్వ్ ఫారెస్ట్ కదా ఇక్కడికి ఎవరిని రానివ్వరు అనుకుంటారు. కానీ నల్లమల ఫారెస్ట్‌కు ఎవరైనా వెళ్లొచ్చు. తెలంగాణ టూరిజం డిపార్ట్ సహకారంతో నల్లమల నైట్ లైఫ్ సఫారిని చూడొచ్చు. దేశంలో రెండో అతిపెద్ద టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఇది.

దాదాపు 2611 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ అడవిలో పులులతో పాటు ఇంకా ఎన్నో రకాల జంతువులు, పక్షులు ఉంటాయి. దీన్ని అమ్రాబాద్ పులుల అభయారణ్యం అనికూడా పిలుస్తారు. పెద్దపులులతోపాటు ఇతర వన్యప్రాణుల సంతానోత్పత్తిని దృష్టిలో ఉంచుకుని జూలై 1నుంచి సెప్టెంబర్ 30 వరకు నల్లమల అడవిలో టూరిస్టుల సందర్శనను నిలిపివేశారు. అక్టోబర్ 1 నుంచి టైగర్ సఫారి తిరిగి ప్రారంభమయింది. సఫారీ, ట్రెక్కింగ్, టైగర్ స్టే సేవలకు ఆన్‌లైన్‌లో లేదా ఫోన్ ద్వారా ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చు.




**The Swarnagiri Temple, also known as Yadadri Tirumala Devasthanam, is a historic and architecturally significant temple dedicated to Lord Venkateswara, located on Manepally hill near Bhuvanagiri, Telangana**



## Events in Hyderabad -HITEX - HALL 2, 7th to 9th Nov 2025




WAREMAT EXPO 2025 Hyderabad
Warehousing, Material Handling, Storage, Logistics, Transportation, and the Supply Chain sectors.95000 47460 89250 10711 93609 07966


INDO-NEPAL
RUDRAKSHA ORGANISATION
INDO-NEPAL RUDRAKSHA ORGANIZATION
అసలైన రుద్రాక్షల నిలయం
INDIA'S LARGEST & NO.1 RUDRAKSHA ORGANISATION
33 సం " అనుభవము, ఎన్నో జాతీయ అంతర్జాతీయ అవార్డుల గ్రహీత
DR. PANDURANGA RAO గారిని సంప్రదించి ఏ రుద్రాక్ష ధరించాలో
తెలుసుకోవాలనుకుంటున్నారా.?
వివరాలకు సంప్రదించండి : 9177778855
FOR ONLINE : WWW.INDONEPALRUDRAKSHA.COM
SOMAJIGUDA,HYDERABAD(HEAD OFFICE)
G-10, DHRUVATARA APARTMENT, NEAR ERRAMANZIL BUS STOP,
LANDMARK: BESIDE VIJAYA BANK, HYDERABAD, TELANGANA 500082


hmda
APPROVED
TS RERA
CREATIVE
HOMES
WIND
OF
CHANGE
FLOWING TOWARDS BHANUR, SHANKARPALLY.
BHANUR
Just 20 minutes drive from Neopolis.
Just 30 minutes drive from Financial District.
Just 10 minutes drive from Kollur Exit-2.
In the midst of top-notch schools and colleges.
4 major connecting roads converging at Bhanur.
Longest Urban Zone in approved HMDA Zones.
100 FT. Road proposed adjacent to the property.
WEST WINDS
Villas in Harmony with Nature
BHANUR, SHANKARPALLY.
AT THE CENTRE
OF CHANGE
The crown jewel of Bhanur, WestWinds is where each villa is customised to your taste and your individual sense of design. And the icing on the cake is that you get this absolutely lavish and uniquely designed villa at the price of an apartment.
The cherry on top? Every villa here is beautifully and intelligently in harmony with nature. Ventilation is well designed in sync with the movement of the Sun, using the Shadow Analysis – with perfect placement of different-sized windows as per the flow of air and light. And, every villa is built with red bricks to ensure your home-sweet-home is as durable as it is climate-friendly.
136 Triplex Villas
3 & 4 BHK + Media Room
10 Acres
Customised floor plans with no added cost*
Starting Price: Rs. 1.9 Cr *
Call: +91 70901 22344
Clubhouse | Swimming Pool | Kids' Play Area | 50-seater Mini Theatre |
EV Charging Point | Cricket Nets | Half Basketball Court | Skating Rink | Pickle Ball
Court | Closed Badminton Court | Grand Walkway | Central Park | Amphitheater
Sy. No 353/part & 369, Bhanur, Patancheru - Shankarpally Road, Hyderabad, Telangana - 502305, INDIA
creativehomes.live | e-mail: sales@creativehomes.co.in | www.westwinds.live